

## రాణీ కొంటె కబుర్లు

**గో**విందా వల్లే అమీర్ ఖాన్ 'లగాన్' చిత్రం వదులుకున్నావట! ఏంటీ ఆ సినిమా కథ బాగోలేదా లేక అమీర్ నచ్చలేదా? అనంటే, 'అమీర్, ఆ సు తోష్‌లకి మాత్రమే తెలుసు, నేను 'లగాన్' ఎందుకు చెయ్యడం లేదో! అర్థమైందా! ఇక మీకందరికీ వివరణ ఇవ్వాల్సిన పనిలేదు నాకు. అమీర్‌ఖాన్, నేనూ ఇప్పటికీ స్నేహితులమే' అంటోంది రాణీ కొంటెగా. పైగా, అనవసరంగా 'చీచీ' పేరెందుకు లాగుతారు ఈ విషయంలో. అయినా ఎవరు చూడొచ్చారు. 'లగాన్'లోనే చేస్తున్నానేమో? అని కూడా అంటోంది.

ఆనందమయమైన జీవితాన్నే ఇస్తుంది'' అంటూ నవ్వాడు అరవింద్.

అరవింద్ ప్రస్తావనతో లత విస్తుపోయింది. తననుచూస్తే అరవింద్‌కు వేళాకోళంగా వుందా! అని అతనికేసి ఎగాదిగా చూసింది లత. ఆమెది ముందే గాయపడ్డ హృదయం.

అరవింద్ చూపుల్లో పశ్చాత్తాపంతో కూడిన ప్రేమ. లత కళ్ళల్లో మళ్ళీ క్షణకాలం వెలుగు. మళ్ళీ అంతలోనే విషాదం.

''నువ్వు అకస్మాత్తుగా ఇంటికెళ్ళావేంటి! మళ్ళీ ఏదైనా పెళ్ళి సంబంధం వచ్చిందా?'' నవ్వింది లత.

''అసలు విషయం దాటవేస్తున్నావు. నేనడుగుతున్నది మన పెళ్ళి గురించి.''

''నిన్ను ప్రేమించే నన్ను చేసుకుంటే నీ జీవితం ఆనందమయమవుతుంది. కాని నన్ను ప్రేమించే వారితో నా పెళ్ళి జరిగితే నాకు ఆనందంగా ఉంటుంది గదా!'' ఉడికించింది లత.

అరవింద్ సీరియస్ అయిపోయాడు. వెళ్తానంటూ వెళ్ళబోయాడు. చేయి పట్టి ఆపి అంది లత 'అరవింద్! మా అమ్మా అన్నయ్యల సంగతి తెలిస్తే నన్ను చేసుకుంటా అని అనలేవు. విక్రాంత్ మొన్న మా ఊరికొచ్చాడు. మా పరిస్థితి అంతా చూశాడు. విక్రాంత్ రాకపోతే మా అన్నయ్య ఇప్పుడు జెయిల్లో ఉండేవాడు. వదిన ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. ఇప్పుడు కొంత కోలుకుంది.''

''అరరే... ఎందుకు జరిగింది? విక్రాంత్ ఎప్పుడొచ్చాడు. ఏం జరిగిందసలు.''

''అదంతా పోనీలే అరవింద్! పార్కులోనైనా ప్రశాంతంగా ఉండనివ్వు. మీ ఊరికి ఒకసారైనా రమ్మనవేం? ఎప్పీననా?''

''ఛ! అలా అంటావేం? వచ్చే ఆదివారం వెళ్దామా?''

''ఈసారి వీలు కాదుగానీ తర్వాత చూద్దాం. ఊరికే అడిగాను'' అంది లత.

❑❑❑

మొదటి రోజులోనే లత సావిత్రితో, విక్రాంత్ తల్లి సక్కుబాయితో ఇంట్లో మనిషిలా కలిసిపోయింది. ''మేం మాదిగోల్లం ఆంటీ'' అని లత అంటే సక్కుబాయి, అరవింద్ తల్లి దేవక్క నమ్మలేకపోయారు. అచ్చం మన శాలోల్ల పిల్ల తీరే ఉన్నది అని మెచ్చుకున్నారు.

ప్రభుత్వ చల్‌గల్ అగ్రికల్చర్ ఫారం, పొలాస అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్, జగిత్యాల ఖిలా చూద్దామని బయల్దేరదీశాడు విక్రాంత్. సావిత్రి, సక్కుబాయి, దేవక్క, లత, అరవింద్, విక్రాంత్, కల్సి బయల్దేరారు. ఖిలా గురించి విక్రాంత్ చెప్తుంటే సావిత్రి, లత ఆసక్తిగా విన్నారు. ధర్మపురి గోదావరి స్నానానికి బయల్దేరారు. సక్కుబాయి, దేవక్క ఇంటి వద్దే ఆగిపోయారు.

గోదావరి ఇసుకలో నడుస్తున్నప్పుడు అరవింద్‌తో మెల్లిగా అంది లత.

''అరవింద్! విక్రాంత్ వాళ్ళ అమ్మనూ, సావిత్రినీ చూస్తుంటే అది మా ఇల్లులాగే ఉంది. నా సోషల్ బ్యాగ్రౌండుకూ, నా అభిరుచులకూ విక్రాంతే మంచి మ్యాచ్ అనిపిస్తోంది'' సాభిప్రాయంగా చూసింది.

అరవింద్ అవాక్కయ్యాడు.

''విక్రాంత్‌కు తెల్సా నీ ప్రేమా?''

''అతనెలా ఊహిస్తాడు? నేను నిన్ను ప్రేమిస్తున్నట్టు తెలుసు అతనికి అంతే.''

''నా మీద అలిగి మనస్సు మార్చుకున్నావా లతా!''

''అరవింద్! అలా బాధపడకు. ఉన్నతంగా ఆశించడం ఎవరికైనా సహజమే. అనుభవించగలిగిన స్థోమత, విశ్వాసం ఉన్నప్పుడే ఆశించింది అందినప్పుడు సుఖపడడం సాధ్యం.''

''ఏంటి లతా! ఇవాళేదో తత్వశాస్త్రం చెపుతున్నావు'' అన్నాడు అరవింద్.

''తత్వశాస్త్రం కాదు అరవింద్! జీవిత శాస్త్రం. సోషల్ సైన్స్ ఇది. మొన్న మా ఇంట్లో జరిగిన గొడవ నా అవగాహనను మార్చింది.''

లత, సావిత్రి గోదావరిలో కాస్త కిందికి స్నానం కోసం దిగారు. మోకాలి లోతు నీళ్ళల్లో కూర్చుని నీళ్ళు చల్లుకుంటూ అదే లోతని భయపడుతున్నారు. నీటివేగం కాళ్ళ కింది ఇసకను తొలగిస్తున్న కొద్దీ కొట్టుకుపోతున్నట్టు భయం. విక్రాంత్ నదిలో కాస్త ఎగువన స్నానం చేస్తున్నాడు. అరవింద్ ఈదుకుంటూ ముందుకు సాగాడు. ''అటు వెళ్ళొద్దు. కొట్టుకుపోతారు'' అని ఒడ్డునించి అరుపులు వినపడ్డాయి. అరవింద్ అప్పటికే నీళ్ళల్లో మునకలేస్తున్నాడు. స్నానం చేస్తున్న స్థానికులు నలుగురైదుగురు గబగబా అటుకేసి ఈది అరవింద్‌ని రక్షించి ఒడ్డుకు చేర్చారు. అరవింద్ ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడా అని లత మనస్సు పీకింది. ఎవరికీ చెప్పలేదు.

(ఇంకా వుంది)